


# మరో అడుగు

## - డా.వేదుల సుభద్ర



(క్రిందటి సంచిక నుంచి కొనసాగింపు)

నమస్తే! నాపేరు కేశవ్, కేశవ రావు. ఇతను మా అబ్బాయి యష్, తను మా అమ్మాయి యామిని. మీరొచ్చి మరీ ఎక్కువ సేపు కాలేదు కదా, మిమ్మల్ని వెయిట్ చేయిస్తే క్షమించాలి. అన్నారాయన తొలి పరిచయం చేసుకుంటున్నట్టుగా.

కిరణ్ రాధికలిద్దరూ ప్రతి నమస్కారం చేశారు.

డాక్టర్లిద్దరూ తమ పరిచయాలను చేసుకున్నారు.

"అబ్బే! లేదు కేశవ్ సార్, సరిగ్గా రెండు నిమిషాల క్రితమే మేము వచ్చింది" అన్నారు డాక్టర్ రాజేష్.

" చెప్పండి ఏం తీసుకుంటారు, కాఫీ, టీ? " అంటూ అడిగారాయన.

" అబ్బే అవన్నీ ఎందుకు!" అని రాజేష్ ఏదో చెప్పబోతే

" సరే అయితే ఫ్రెష్ గా బ్రూ చేసిన ఫిల్టర్ కాఫీ" అంది యామిని చనువుగా

" దయచేసి కూర్చోండి.

లతా, మా అందరికీ కాఫీ తెస్తావా అమ్మా?" అన్నారాయన.

మరో ఐదు నిమిషాల్లో 'రెడీ సార్'! అంటూ ఇందాకా నీళ్ళు తెచ్చిన అమ్మాయి ట్రే నిండా పొగలు కక్కుతున్న కాఫీ కప్పులతోనూ, ప్లేట్ నిండా బిస్కట్లతోనూ వచ్చింది.

" మొహమాటపడకండి. మీకెవరికైనా టీ తాగే అలవాటుంటే చెప్పండి" అంది యామిని.

"కాఫీలయ్యాయి కనక విషయానికొద్దాం. చెప్పండి మేమెలాంటి సహాయం చెయ్యగలం మీకు?" అన్నారు కేశవరావు గారు  చేతిలోని ఫైల్ టేబిల్ మీద పెడుతూ.

అప్పటికే ఆ ఫైల్ చదివినట్టుగా ఆయన ముఖకవళికలు చెప్తున్నాయి.

ఆ మాటకే రాధిక గుండె పొంగి గొంతులోకి వచ్చినట్టయింది. భరించలేని వేదన ఆమె మనసులో సుళ్ళు తిరిగి కళ్ళు పొంగుకు వచ్చాయి. దు:ఖం ఆపుకునే ప్రయత్నంలో పైకి వినబడకుండా ఉండాలని తల దించుకుని సన్నగా వెక్కసాగింది. అది మొదటగా గమనించినది యామిని. అనునయంగా ఆమె భుజం మీద చెయ్యి వేసింది.

" మీరు ఫైల్లో వివరాలు చూసే ఉంటారు అనుకోండి. అయినా అసలు విషయం క్లుప్తంగా చెప్తాను"  అంటూ డాక్టర్ రాజేష్ నెమ్మదిగా చెప్పడం మొదలు పెట్టారు.

చిన్నప్పటినించీ స్వప్నిక ఎంత చురుగ్గా ఉండేదో, ఎంత బాగా చదువుకునేదో నించీ మొదలుపెట్టి, ఆమె రేస్ లో పడిపోవడం, ఆ తర్వాత జరిగిన విషయాలు అన్నీ వివరంగా చెప్పాడు.

డాక్టర్ సుజిత్ ఎలా డయాగ్నైజ్ చేశారు, దానికి కావలసిన వనరులు, అవి లేకపోవడం వల్ల వారికి ఎదురవుతున్న పరిస్థితులు అన్నీ, క్లుప్తంగానే అయినా సమగ్రంగా చెప్పారు.

మధ్య మధ్యలో డా.సుజిత్ కేన్సర్ బయాలజీకి సంబంధించిన విషయాల వివరాలు చెప్తూ ఉండగా మొత్తం విషయం చెప్పారిద్దరూ కలిసి.

ఈ పరుగు వచ్చే నెలదాకా

Post your comments